క్లుప్తంగా

ఇంటింటా పొదుపు పంట

కొండపి(టంగుటూరు): తపాలా శాఖ అమలు చేస్తున్న పొదుపు పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని పోస్టల్ శాఖ జిల్లా సీనియర్ సూపరింటెండెంట్ హరిప్రసాద్ శర్మ సూచించారు. కొండపిలోని సబ్ పోస్ట్ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ శర్మ మాట్లాడుతూ.. తపాలా బీమా, రికవరీ, డిపాజిట్లు, సేవింగ్స్ బ్యాంక్ ఖాతా, సుకన్య సమృద్ధి ఖాతాల గురించి ప్రజలకు వివరించి తపాలా శాఖ అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలన్నారు. సౌత్ సబ్ డివిజన్ అధికారి రవికుమార్ రెడ్డి, జీడీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలసుబ్బరాయుడుకు దద్దాల నివాళి

వెలిగండ్ల: మండలంలోని సూరావారిపల్లికి చెందిన మల్లెబోయిన బాలసుబ్బరాయుడు అనారోగ్యంతో మంగళవారం కన్నుమూశారు. సుబ్బరాయుడు మృతదేహాన్ని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్ సందర్శించి, కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు. ఈయన వెంట జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు యెలికె నారాయణ, వై నాగూర్‌యాదవ్, తిరపతయ్య పాల్గొన్నారు.

29 లోగా రెన్యువల్ చేయించుకోవాలి

కనిగిరి రూరల్: వ్యాపార, వర్తకదుకాణాలు, సంస్థలకు, గోడౌన్‌లకు ఈ నెల 29వ తేదీ లోగా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ సర్టిఫికేషన్ రెన్యువల్ చేసుకోవాలని కనిగిరి సహాయ కార్మిక శాఖ అధికారి వై సుబ్బరాయుడు అన్నారు. పట్టణంలోని పలు దుకాణాలను సహాయ కార్మిక శాఖ అధికారి సుబ్బరాయుడు మంగళవారం సందర్శించి షాపు యజమాలకు ఏపీ దుకాణాల, సంస్థల 1988 చట్టం గూర్చి వివరించారు. రిజిస్ట్రేషన్ నమోదు ఆవశ్యకత, చట్టాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామలింగారెడ్డి, కార్మిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న కోటేశ్వరరావుకు సన్మానం



కోటేశ్వరరావును సన్మానిస్తున్న చంద్రశేఖర్‌రావు, పశువైద్యాధికారులు

కందుకూరు రూరల్: బదిలీపై వెళుతున్న కందుకూరు పశువైద్యశాల సహాయ సంచాలకుడు టి.కోటేశ్వరరావును మంగళవారం సన్మానించారు. ముఖ్యఅతిథిగా ఉప సంచాలకుడు సీహెచ్.చంద్రశేఖరరావు పాల్గొన్నారు. కందుకూరు పశువైద్యశాలకు ఇన్‌చార్జిగా వచ్చిన వలేటివారిపాలెం సహాయ సంచాకుడు కేవీ.బ్రహ్మయ్య, మాచవరం, కోవూరు పశువైద్యాధికారులు చెన్నకేశవులు, సుధాకర్, పశువైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, పి.విజయ, జి.విజయసాగర్, పశువైద్య సహాయకులు అమర్నాథ్, ఖాదర్‌వలి, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్య సంరక్షణే ధ్యేయం



మాట్లాడుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కనిగిరి రూరల్: ప్రజా ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం అని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని తాళ్లూరు సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత నిర్వహించారు. సర్పంచ్ పోలా తాయారమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ప్రకాశం మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట వరమన్నారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేద వర్గాల ఆరోగ్య రక్షణకు, భరోసాకు అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. వైద్యులు అబ్దుల్ కలాం, దాదా షరీఫ్, నిస్సా బేగం, చంద్రశేఖర్, పి శ్రావణ్‌కుమార్ 324 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు, అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ బి.మహేష్ బాబు, నాగేంద్రమ్మ, వైద్య సిబ్బంది ఎస్‌కే జిలానీ, భాస్కర్, అంకమ్మరాజు, యాసీన్, అమీర్‌బాషా, బాలు శ్రీను, శోభారాణి పాల్గొన్నారు.

కఠోర శ్రమతో ఉన్నతస్థానం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జిలానీబాషా

ఉలవపాడు: కఠోర శ్రమ ద్వారానే ఉన్నత స్థానం లభిస్తుందని ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జిలానీబాషా అన్నారు. కళాశాలలో మంగళవారం జరిగిన వార్షిక వేడుకల్లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదవడం, ఆటలు, మానసిక నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. మంచి మార్కులతో పాస్ అవ్వాలని తెలిపారు. అనంతరం వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు, కళాశాల పూర్వ ప్రిన్సిపల్ శివశంకరరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోపీ చంద్‌ప్రకాష్, అధ్యాపకులు పాల్గొన్నారు.



హనుమంతునిపాడులో ఆసరా చెక్కు అందజేస్తున్న దద్దాల నారాయణ



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ

హనుమంతునిపాడు: మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ అన్నారు. స్థానిక పెట్రోల్ బంకు ఎదురుగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత సంబరాల్లో ఆయన మాట్లాడారు. పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన ఎంపీపీ గాయం సావిత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాల్గవ విడతలో 419 మందికి రూ.2.54 కోట్ల చెక్కును మహిళ సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళల రుణాలన్నీ మాఫీ చేశారన్నారు. కరోనా సమయంలో సైతం ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా అమలు చేశారని కొనియాడారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 34 లక్షల పింఛన్లు ఇస్తే జగనన్న 68 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి



డ్వాక్రా సంఘాల మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ చేస్తున్న దద్దాల మరియు నాయకులు

లక్షల మందికి ఉద్యోగాలిచ్చారన్నారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అనంతరం పీడీసీసీ బ్యాంక్ చైర్మన్, వైఎం ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ గాయం సావిత్రి, జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కస్తూరెడ్డి, ఓకే రెడ్డి తదితరులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మండలంలో టీడీపీ పార్టీని గంగలో కలపాలన్నారు. మహిళలంతా కలిసికట్టుగా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. జగనన్నకు అండగా నిలబడి తిరిగి జగనన్నను సీఎంను చేయాలన్నారు. ఇన్‌చార్జి దద్దాల నారాయణ ఆశీర్వదించి అందరూ అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మేలు పొందిన మహిళలంతా మరోసారి జగనన్నను ముఖ్య



ఆసరా సంబరాలకు హాజరైన డ్వాక్రా మహిళలు

మంత్రి చేసుకునేందుకు భారీ మెజారిటీ సాధించి పెట్టాలన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఆసరా సంబరాల్లో భాగంగా నృత్యాలు చేసిన బాలికలకు బహుమతులు అందజేశారు. పీసీపల్లి ఎంపీపీ జవన్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, వైస్ ఎంపీపీలు కొదమల బెంజి, రుద్రపాటు శోభ, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, సర్పంచ్ కత్తిరాజారావు, మాజీ సర్పంచ్ జి.ఆదినారాయణరెడ్డి, ఎంపీడీఓ కె.లలిత, ఏరియా కో ఆర్డినేటర్ కత్తి కళ్యాణ్, ఏపీఎం నారాయణ, మండల మహిళా సమఖ్య అధ్యక్షురాలు మరియమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వాహనాలు జాగ్రత్తగా నడపాలి

కందుకూరు: వాహనదారులు వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలని సబ్ కలెక్టర్ విద్యాధరి అన్నారు. 35వ జాతీయ రహదారి మాసోత్సవాలలో భాగంగా మంగళవారం కందుకూరులోని లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ఓనర్లు, డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, మ్యాక్సీ క్యాబ్ , మోటార్ క్యాబ్ డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు ఎదురు వచ్చే వాహనాదారులు కూడా అదే విధంగా జాగ్రత్తగా వస్తేనే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయన్నారు. గుడ్ సమర్థన్ అంశం కరపత్రాలను ఆవిష్కరించి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా గుంటూరు ప్రాంతీయ సంయుక్త రవాణా కమిషనర్ బి.శ్రీకృష్ణవేణి మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాలను ఆరు డిపార్మెంట్లు కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాలు జరుపుతాయన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తమ వంతు బాధ్యతతో వాహనాలను నడపాలని, ప్రతి ఒక్క వాహనదా



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ విద్యాధరి

రుడు ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా రోడ్డు ప్రమాదాలను నివారించే దిశగా అడుగులు వేయాలన్నారు. రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేపించారు. ఈ కావలి ప్రాంతీయ రవాణాశాఖాధికారి వై.సుధాకర్‌రెడ్డి, నెల్లూరు ఎన్‌ఫోర్సుమెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్ సుందర్‌రావు, కందుకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే.ఎండీ రఫీ, ఏరియా వైద్యశాల సూపరిడెండెంట్ ఎం.శకుంతల, ప్రణవి వైద్యశాల వైద్యులు ప్రశాంతి, డెంటల్ వైద్యులు మధుసూదన్‌రాజు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యానికి ధీమా

సీఎస్‌పురం(పామూరు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్యానికి ధీమానిస్తోందని ఎంపీడీఓ జి.క్రిష్ణయ్య, సర్పంచ్ పందిళ్ల నాగమణి అన్నారు. మండలంలోని పెదరాజుపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సర్పంచ్ పందిళ్ల నాగమణి, డాక్టర్ సందిరెడ్డి మురళి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేనివిధంగా కార్పొరేట్ వైద్యసేవలను పేదల దరిచేర్చాడన్నారు. ప్రతి ఇంట ఆరోగ్య సంబరాలు నెలకొనాలనే ధ్యేయంతోనే జగనన్న సురక్ష వైద్యశిబిరాలు రెండో విడత కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డుకింద ఇకపై రూ..25 లక్షల మొత్తం వరకు వైద్యసేవలు పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు ఎంవీవీఎస్.రాజేష్, ఎ.భరత్‌కు



రాజుపాలెంలో మెడికల్ కిట్లు అందజేస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్, నేతలు

మార్, గద్దే హేమసుధలు 309 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఎంపీడీఓ, సర్పంచ్, నాయకుల చేతులమీదుగా ఉచితంగా మందులు పంపిణీచేశారు. సీహెచ్ఓ వెంగయ్య, మురళి, ఎంఎల్‌హెచ్‌పి జి.ధనలక్ష్మి, డీఈఓ రాజమోహన్‌రావు, పద్మావతి, క్రిష్ణమోహన్, మాణిక్యమ్మ, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

లేగ దూడలపై కుక్కల దాడి

- ఒకటి మృతి, రెండు దూడలకు తీవ్ర గాయాలు
- కామేపల్లిలో వందలాది ఊర, పిచ్చి కుక్కల స్వైర విహారం
- ఆందోళనలో గ్రామస్తులు

జరుగుమల్లి: మండల పరిధిలోని కామేపల్లిలో పొగాకు బ్యారన్ వద్దనున్న కొట్టాల్లో కట్టేసిన లేగ దూడలపై మంగళవారం ఉదయం పిచ్చి కుక్కలతో పాటు ఊర కుక్కలు పదుల సంఖ్యలో వెళ్లి దాడి చేశాయి. పాలు తాగే లేగ దూడల్లో ఒకటి కుక్కల దాడిలో మృత్యు వాత పడగా మరో రెండు దూడలు తీవ్ర గాయాలతో బాధపడుతున్నాయి. గ్రామానికి చెందిన యనమల శ్రీను తన లేగ దూడ మృతి చెందగా మరొకటి తీవ్ర గాయాలు పాలైంది. అలాగే కట్టా శ్రీను తన బ్యారన్ వద్ద నున్న లేగ దూడపై కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలైంది. పశు వైద్యశాల సబార్డినేట్ హుటా హుటిన సంఘటనా స్థలికి చేరుకొని ప్రాథమిక చికిత్స అందించారు. గాయపడ్డ లేగ దూడలకు కట్లు కట్టారు. యాంటీ ర్యాబిస్



ఊరకుక్కలను పట్టుకుంటున్న సిబ్బంది

వ్యాక్సిన్ వేశారు. పశువైద్యాధికారి ఇట్లా బ్రహ్మయ్య 'సాక్షి'తో మాట్లాడుతూ పీఎంజీపీ పథకం కింద లబ్ధిదారులకు గేదెలు కొనుగోలు నిమిత్తం తణుకు వెళ్లినట్లు తెలిపారు. గతంలో ఒకసారి గ్రామంలో పిచ్చి కుక్కల బెడద ఉందని సచివాలయ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా.. కుక్కలను పట్టుకొనిదూర ప్రాంతంలో వదలినట్లు తెలిపారు. సచివాలయ కార్యదర్శి కె. గీత మాట్లాడుతూ నెల రోజుల క్రితం ఒకసారి నూట యాభైఏడు కుక్కలను పట్టుకొని మాలకొండ వద్ద నున్న అడవిలో వదలి పెట్టామని చెప్పారు. గ్రామంలో శునకాలను పట్టుకోవడానికి తక్షణమే చర్యలు చేపడతామన్నారు.

టంగుటూరులో కిడ్నాప్ కలకలం!

- దిశ యాప్ ద్వారా మహిళ ఫిర్యాదు
- దొంగ బంగారం కేసులో విచారణకు నెల్లూరు పోలీసులు తీసుకెళ్తున్నట్లు గుర్తింపు

టంగుటూరు: టంగుటూరులో ఒక మహిళ కిడ్నాప్‌నకు గురైందన్న వార్త మంగళవారం రాత్రి కలకలం రేపింది. అందిన సమాచారం మేరకు.. టంగుటూరు గ్రామానికి చెందిన మహిళ కొండపి రోడ్డులో బ్యూటీపార్లర్ నిర్వహిస్తోంది. మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆమెను తీసుకెళ్లారు. అనంతరం జాతీయ రహదారిపై కారును ఆపడంతో ఆ మహిళ దిశ యాప్‌లో ఎస్ఓఎస్ బటన్ నొక్కి ఫిర్యాదు చేసింది. దీంతో దిశ నుంచి సింగరాయకొండ సర్కిల్ పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. దొంగ బంగారం కేసులో విచారణ నిమిత్తం నెల్లూరు బాలాజీ నగర్ పోలీసులు ఆమెను తీసుకెళ్తున్నట్లు తేలిందిరు. వచ్చింది పోలీసులని తెలియని స్థానికులు.. వారిని కిడ్నాపర్లుగా భావించారు. పెద్ద సంఖ్యలో గుమిగూడటంతో అక్కడ గందరగోళం నెలకొంది.

నేడు వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ నూతన పార్టీ కార్యాలయం బుధవారం ఉదయం 9.30 గంటలకు కనిగిరిలో ప్రారంభించనున్నట్లు పార్టీ నాయకుడు మూలే గోపాల్‌రెడ్డి తెలిపారు. స్థానిక క్లబ్ రోడ్డులోని రెడ్డి బిల్డింగ్ పక్కన ఉన్న భవనంలో పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ప్రారంభిస్తారని తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, చైర్మన్‌లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు భారీగా హాజరు కావాలని కోరారు.

5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కొండపి(టంగుటూరు): రాష్ట్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు కొండపి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సాతులూరి అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో లేదా సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుకు ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని వివరించారు. దరఖాస్తుకు విద్యార్థి పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్ కార్డు, 2023–24లో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో నాలుగో తరగతి స్టడీ సర్టిఫికేట్, జూనియర్ ఇంటర్‌కు పదో తరగతి స్టడీ సర్టిఫికెట్ జత చేసి, ఫోన్ నంబర్ నమోదు చేయాలని

కారుమంచిలో 'పేస్' ఎన్ఎస్ఎస్ క్యాంప్

టంగుటూరు: పేస్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కారుమంచిలో మంగళవారం స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. ఏడు రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ విధానాలపై అవగాహన కల్పించారు. పట్టు ఉత్పత్తి, తేనెటీగల పెంపకం, ఎగుమతులు, వర్మీ కంపోస్ట్ తయారీ గురించి వివరించారు.హెచ్‌ఎం కాట్రగడ్డ రవి, వైస్ ఎంపీపీ దగ్గుమాటి సుమన్‌రెడ్డి, పీఈటీ ఉషారాణి, పేస్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు మల్లికార్జున, సురేష్, కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ ఎం.శ్రీధర్, ప్రిన్సిపాల్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

షాపుల అద్దె వేలంపాట

కందుకూరు: కందుకూరు పురపాలక సంఘ పరిధిలోని రైతు బజారు పక్కన ఉన్న పాత లారీ స్టాండ్ వద్ద నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపుల అద్దెకు షాపులు నెంబర్ 3 (ఎస్సీ)లకు, షాపు నెంబర్ 5 (ఎస్టీ)లకు షాపు నంబర్ 6 (దివ్యాంగుల)లకు కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ నెల 13వ తేదీ ఉదయం 11గంటలకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తామన్నారు.

వ్యాపార సంస్థలకు లైసెన్స్ తప్పనిసరి

కందుకూరు: వ్యాపార సంస్థలకు దుకాణాలకు వ్యాపార లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని కందుకూరు సహాయ కార్మికశాఖాధికారి పి.మేరి సుజాత తెలిపారు. కందుకూరు కార్మికశాఖ యాజమాన్య సంఘం వారితో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వ్యాపారస్తులు యాథావిధిగా లైసెన్స్ తీసుకోవాలని నమోదు ప్రక్రియ ఈ నెల 29వ తేదీ లోగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశం పలు వ్యాపార సంస్థల వారిని కలిపి వారికి లైసెన్స్ గురించి తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కిరాణ షాపుల యాజమాన్యం, ఫ్యాన్సీ యాజమాన్యం, మెడికల్ షాపుల యాజమాన్యం, స్టీల్ షాపుల యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.

ఆసరా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

పామూరు: వైఎస్సార్ ఆసరా 4వ విడత చెక్కుల పంపిణీ బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్అండ్‌బీ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, ఏపీఎం రజనీకుమారి అధ్యక్షతన జరుగుతుందని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, బూత్‌కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ హాజరవుతారన్నారు. కార్యక్రమానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పొదుపు గ్రూపుల సభ్యులు, గ్రామ, మండల సమాఖ్య సభ్యులు, అధ్యక్షులు, వీవోఏలు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం ఆర్అండ్‌బీ ప్రాంగణంలో కార్యక్రమ ఏర్పాట్లను వారు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఏపీఎం రజనీకుమారి, వైఎస్సార్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అనంతరెడ్డి పాల్గొన్నారు.



ఆసరా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఏపీఎం, వైఎస్సార్‌సీపీ నాయకులు

నేడు పార్టీ మండల సమావేశం

సీఎస్‌పురం(పామూరు): వైఎస్సార్ సీపీ మండల సమావేశం, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ పరిచయ కార్యక్రమం బుధవారం స్థానిక రహిమాన్ ఫంక్షన్‌హాలులో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదయం 10.30 గంటలకు స్థానిక పెట్రోల్‌బంక్ వద్ద నుంచి పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, జగనన్న అభిమానులు, పార్టీ కుటుంబసభ్యులు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి



మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ

తిరుపతిరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కె.రమణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చెరుకుపల్లి రాధాక్రిష్ణారెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ఎస్.రవికుమార్, బత్తుల రమణయ్య, శ్రీనివాసులు, బత్తుల మాల్యాద్రి, అద్దంకి రమణయ్య, ఇర్లా బాలయ్య, మేకల బాలు, బసివి చంద్రశేఖర్, పులి చంద్రశేఖర్, మాల్యాద్రి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అధిక దిగుబడులు సాధించండి

- డీడీఏ జి.సుధాకర్‌రాజు

కనిగిరి రూరల్: రైతులు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించాలని జిల్లా వనరుల కేంద్రం డీడీఏ జి.సుధాకర్‌రాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆత్మ పథకం కింద కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ వెంకటరమణ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో డీడీఏ జి.సుధాకర్ రాజు మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయం రైతులు అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. భూసారాన్ని కాపాడుట, పచ్చిరొట్ట పైర్లు, సేంద్రియ ఎరువుల వాడకం వల్ల భూమికి కలిగే మేలు గురించి వివరించారు. పోషక యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల పురుగులు, తెగుళ్ల ఆశించడం తగ్గడమే కాకుండా నాణ్యమైన ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. వరిలో ఉల్లికోడు, కాండం తొలిచే పురుగు, దోమ, అగ్గి తెగులు, శనగలో పండు తెగులు, పచ్చపురుగు, నీటి ఎద్దడి నివారణ చర్యలు, మినుములో పల్లాకు తెగులు నులిపురుగులు తెగుళ్ల వాటి నివారణ చర్యల గురించి వివరించారు. కందుకూరు కేవీకే శాస్త్రవేత్త జి. ప్రసాద్‌బాబు పండ్ల తోటలు, కూరగాలయ తోటల్లో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ చర్యల గురించి వివరించారు. డీఆర్‌సీ ఏఓలు, గ్రామ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీడీఏ సుధాకర్ రాజు

విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం

పొన్నలూరు: విద్యుత్ చౌర్యానికి పాల్పడడం చట్టరీత్యా నేరమని ఒంగోలు ఈఈ, డీపీఈ టి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. పొన్నలూరు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సర్వీసులను తనిఖీ చేసి అక్రమంగా విద్యుత్ వాడుతున్న వారికి అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 38 గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు 36 బృందాలుగా విడిపోయి తనిఖీలు చేపట్టారన్నారు. మొత్తం 3454 సర్వీసులను తనిఖీ చేయగా విద్యుత్ మీటర్ లేకుండా, లోడ్ తక్కువగా ఉండి ఎక్కువ విద్యుత్ వాడుతున్న 74 మందిని గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వీరికి రూ.2.22 లక్షల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. కందుకూరు ఈఈ వీరయ్య, డిప్యూటీ ఈఈ రాఘవేంద్రరావు, ఏఈలు పాల్గొన్నారు.



పొన్నలూరులో వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న విద్యుత్ అధికారులు

ధర్మ ప్రచార వారోత్సవాలు ప్రారంభం

టంగుటూరు: వల్లూరమ్మ ఆలయంలో మంగళవారం ధర్మ ప్రచార వారోత్సవాలను దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రారంభించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వల్లూరమ్మ తల్లికి శాస్త్రోక్తంగా అష్టోత్తర పూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో ధర్మ ప్రచార రథోత్సవం వైభవంగా సాగింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భజన సంకీర్తణలు ఏర్పాటు చేశారు. ఈఓ బి.రమేష్, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలే శ్రీనివాసులు, దేవదాయ శాఖ పరిశీలకులు వేణుగోపాల్, ముండ్లమూరు గ్రూప్ ఆలయాల ఈఓ కార్తీక్, భక్తులు పాల్గొన్నారు.



ధర్మ ప్రచారాన్ని ప్రారంభిస్తున్న దేవదాయ శాఖ ఏసీ శ్రీనివాసులరెడ్డి

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని ఒకటవ వార్డుల్లో మంగళవారం చైర్మన్ గఫార్, కౌన్సిలర్ రామనబోయిన శ్రీనివాసులు పర్యటించారు. వార్డుల్లో తక్షణ పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించారు. తక్షణ చర్యగా బ్లీచింగ్, ఫినాయిల్ ఆయిల్ బాల్స్‌ను వేయించారు. ఏఈ కోటేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన పెంచాలి

ప్రజల ప్రాణాలను హరిస్తున్న క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంపై అవగాహన కల్పించారు. వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు కిరణ్ కుమార్, ఎం రమేష్‌బాబు, నవకుమార్, వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా 4వ విడత

సీఎస్‌పురం(పామూరు): వైఎస్సార్ ఆసరా 4వ విడత కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు ఏపీఎం గంటా విద్యాసాగర్ తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ హాజరవుతారన్నారు. కార్యక్రమానికి మండలంలోని పొదుపు గ్రూపు మహిళలు, వీవోఏలు, గ్రామసంఘ అధ్యక్షులు, మండల సమాఖ్య అధ్యక్షులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

పొగాకులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

పొన్నలూరు: పొగాకు సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని పొగాకు బోర్డు అధికారి చైన్‌రామ్ మీనా పేర్కొన్నారు. మండలంలోని చెరువుకొమ్ముపాలెం గ్రామంలో మంగళవారం పొగాకు రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పక్వానికి వచ్చిన పొగాకు ఆకులను మాత్రమే రెలిపి ఆకుల కింది భాగంలో టార్పాలిన్ పట్ట వేయాలన్నారు. పొగాకు గ్రేడింగ్ సమయంలో మీడియం, బ్రైట్ ఆకులను వేర్వేరుగా కట్టలు కట్టాలని సూచించారు. ఐటీసీ కంపెనీ ప్రతినిధులు, క్షేత్ర సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

గుడ్లూరు: పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష–2 ద్వారా అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సుబ్బారావు, సర్పంచ్ గంగవరపు సుజాత అన్నారు. మండలంలోని నాయుడుపాలెం పంచాయతీ పరిధిలోని నరసాపురం గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష–2 ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో స్పెషలిస్టు వైద్యాధికారులు చైతన్య, వెంకట్ అరవింద్, వెంకట సుబ్బయ్య, సాయి ప్రియాంక 472 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందచేశారు. సీహెచ్ఓ భాస్కరరావు, వరలక్ష్మి, వైద్య సి బ్బంది, ఆశాకార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.